ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 308 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శుక్రవారం 14 ఫిబ్రవరి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

సాంకేతికరంగంలో సత్తాచాటాలి

మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించడం గర్వంగా ఉంది

మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని అవకాశాలు : సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (ప్రభాత ఉదయం): యువత సాంకేతికరంగంలో తమ సత్తాను చాటాలని, అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించనున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో మరో కొత్త మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించుకోవడం మనందరికీ గర్వకారణంగా ఉందని తెలిపారు. హైదరాబాద్ జర్నీలో ఇదొక మైలురాయి అని చెప్పారు. మైక్రోసాఫ్ట్, హైదరాబాద్ మధ్య సుదీర్ఘ భాగస్వామ్యం ఉందని అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ విస్తరణలో భాగంగా నూతన భవనాన్ని గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... హైదరాబాద్‌లో ఏఐ సెంటర్ ఏర్పాటుకు మైక్రోసాఫ్ట్‌తో తమ ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకున్నట్లు ప్రకటించారు. మైక్రోసాఫ్ట్ ఇండియా ఇటీవలే 25 ఏళ్లు పూర్తి చేసుకుందని గుర్తుచేశారు. మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ నుంచి గ్లోబల్ ఇన్నోవేషన్, ఇంపాక్ట్ క్రియేట్ చేసిందని తెలిపారు. ఇది యువతకు మరింత సాధికారత కల్పిస్తుందని చెప్పడానికి తాను సంతోషిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తు ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దేనని ఉద్ఘాటించారు. ఈ భాగస్వామ్యంతో తెలంగాణ, మైక్రోసాఫ్ట్ 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను ప్రవేశపెట్టడంతో పాటు గవర్నెన్స్ అండ్ పబ్లిక్ సర్వీసెస్ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించనుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ పెట్టుబడి తమ స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయడంతోపాటు మెంటార్షిప్, ఏఐ టూల్స్, గ్లోబల్ నెట్‌వర్క్ యాక్సెస్‌ను చేస్తుందని అన్నారు. తమ ప్రభుత్వ సహకారంతో మైక్రోసాఫ్ట్ ఏఐ సెంటర్ ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ కేంద్రం ఏఐ నాలెడ్జ్ హబ్ సహా క్లౌడ్ ఆధారిత ఏఐ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తుందన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచిన మైక్రోసాఫ్ట్ లీడర్ షిప్ టీమ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆవిష్కరణల పట్ల మీ నిబద్ధత మా తెలంగాణ రైజింగ్ విజన్‌కు తోడవుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



హైదరాబాద్‌లో గూగుల్ ఎఐ సెంటర్ ఏర్పాటు

2



అమెరికా చేరుకున్న ప్రధాని మోడీ

రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా తదితరుల స్వాగతం

ద్వైపాక్షిక సంబంధాలపై ట్రంప్‌తో చర్చలు

ఎలన్‌మస్క్‌తోనూ చర్చించే ఛాన్స్

చారిత్రక బ్లెయిర్ హౌజ్‌లో మోడీకి బస

వాషింగ్టన్, ఫిబ్రవరి 13 (ప్రభాత ఉదయం): అమెరికాలో రెండు రోజుల పర్యటన కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వాషింగ్టన్‌కు చేరుకున్నారు. అమెరికాలోని భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా, ఇతర అధికారులు ప్రధాని మోదీని విమానాశ్రయంలో స్వాగతించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన కోసం గురువారం అమెరికాకు చేరుకున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానం మేరకు ఆయన అమెరికా పర్యటన చేపట్టారు. ఈ

..మిగతా 2లో

పార్లమెంట్ ముందుకు కొత్త ఐటి చట్టం

నిరసలన మధ్యే ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్

విపక్షాల వాకౌట్

లోక్‌సభ మార్చి 10కి వాయిదా

2

మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ ఉత్తర్వులు జారీ

కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 (ప్రభాత ఉదయం): కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది.. మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.. అంతకుముందు ఫిబ్రవరి 9న రాష్ట్ర ముఖ్యమంత్రి బిరేన్ సింగ్ తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.. ఈ క్రమంలోనే.. కేంద్ర ప్రభుత్వం మణిపూర్ లో రాష్ట్రపతి పాలన విధిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.. మణిపూర్ రాష్ట్రంలో దాదాపు రెండు సంవత్సరాలుగా హింసాత్మక ఘటనలు జరుగుతున్నాయి..మైతీ, కుకీ తెగల మధ్య మొదలైన ఘర్షణతో ఈశాన్య రాష్ట్రం మణిపూర్ అట్టుడుకుతోంది. ఇప్పటికీ.. రావణ కాష్టంలా రగులుతూనే ఉంది. ఈ క్రమంలోనే.. బిరేన్ సింగ్ ఇటీవల రాజీనామా చేశారు. ఈ విషయంతో పాటు ఇతర అంశాలకు సంబంధించి కూడా ఆయనపై విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే బిరేన్ సింగ్ రాజీనామా చేయడం.. ఆ తర్వాత.. రాష్ట్రపతి పాలన విధించనున్నట్లు చర్చ

..మిగతా 2లో

వక్ఫ్ బిల్లుకు రాజ్యసభ ఆమోదం

నిరసనల మధ్యే ప్రవేశ పెట్టిన ప్రభుత్వం

గందరగోళం మధ్య సభ వాయిదా



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 (ప్రభాత ఉదయం): వక్ఫ్ సవరణ బిల్లు-2024'పై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) రూపొందించిన నివేదికను కేంద్ర ప్రభుత్వం గురువారం రాజ్యసభలో ప్రవేశపెట్టింది. జేపీసీకి చైర్మన్‌గా వ్యవహరించిన జగదంబికా పాల్, బిజెపి ఎంపీ సంజరు తదితరులు ఈ ముసాయిదా బిల్లుపై తమ నివేదికను హిందీ, ఇంగ్లీష్ భాషల్లో సభ ముందుకు తీసుకొచ్చారు. ఈ బిల్లుపై నివేదికను రాజ్యసభ ఎంపీ మేధా కులకర్ణి సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సభలో గందరగోళం నెలకొంది. నివేదికపై ప్రతిపక్ష ఎంపీలు నిరసన తెలిపారు. తాము సమర్పించిన డిస్సెంట్ (అసమ్మతి) నోట్‌ను తొలగించారంటూ నిరసనకు దిగారు. సభలో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో సభను చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ 20 నిమిషాల పాటు వాయిదా వేశారు. అనంతరం సభ ప్రారంభమైనప్పటికీ ప్రతిపక్షాలు తమ నిరసనను కొనసాగించాయి. ఈ నిరసనల మధ్యే ఈ నివేదికకు

..మిగతా 2లో

బిసి రిజర్వేషన్లపై చేతులు దులుపుకుంటే కుదరదు

అసెంబ్లీలో అందుకు అనుగుణంగా బిల్లులు పెట్టాలి

బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్

జనగామ, ఫిబ్రవరి 13 (ప్రభాత ఉదయం): మోసాలు చేయడంలో ఆరితేరిన గుణం కాంగ్రెస్ పార్టీదని,మాటలు చెప్పి మోసం చేయడం ఆ పార్టీకి అలవాటేనని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. అదో దాఖాబాజ్ పార్టీ అని అన్నారు. జనగామ జిల్లా పర్యటనలో బీసీ బిల్లుపై కవిత స్పందించారు. బీసీ బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపి చేతులు దులుపుకుంటే కుదరదన్నారు. అసెంబ్లీలో ఒక్క బిల్లు కాకుండా.. మూడు వేర్వేరు బిల్లులు పెట్టాలని డిమాండ్ చేశారు. విద్యలో 46 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఒక బిల్లు తేవాలని.. ఉద్యోగాల్లో 46 శాతం రిజర్వేషన్లకు మరొక బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. 42 శాతం స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని.. ఈ మేరకు బీసీలకు రాజకీయ రంగంలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు తేవాలన్నారు. బిల్లు పెట్టిన వెంటనే నోటిఫికేషన్ జారీ చేస్తేను ఎన్నికల్లో రిజర్వేషన్లు సాధ్యమవుతాయన్నారు. కానీ, జాప్యం చేసి

..మిగతా 2లో

పదో తరగతి పరీక్షల్లో కీలకమార్పు

విద్యార్థులకు అవగాహన కల్పించాలని విద్యాశాఖ సూచన

మార్చి 6 నుంచి మార్చి 15వ తేదీ ప్రీఫైనల్...

మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పబ్లిక్ పరీక్షలు

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (ప్రభాత ఉదయం): తెలంగాణ రాష్ట్రంలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి వార్షిక పరీక్షల్లో కీలక మార్పు తీసుకురానున్నారు. పబ్లిక్ పరీక్షల్లో ఓఎంఆర్ పత్రంలో వివరాలను నింపడం నుంచి తదితర అంశాలను కొత్తగా చేర్చనున్నారు. దీనిపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షల్లోనే సమూనా ఓఎంఆర్ పత్రాలను అందించాలని పాఠశాల విద్యాశాఖ భావిస్తోంది. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రీ ఫైనల్ పరీక్షలు మార్చి 6 నుంచి మార్చి 15వ తేదీ వరకు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఈ పరీక్షల్లో టెన్త్ విద్యార్థులందరికీ ఓఎంఆర్ పత్రాలను అందించనున్నారు. విద్యార్థులకు అందించే ఈ ఓఎమ్ఆర్ పత్రాల్లో ప్రతి విద్యార్థి తనకు ఇచ్చిన ఆన్సర్ బుక్‌లెట్ సంఖ్యను రాయాల్సి ఉంటుంది. అలాగే దానిపై సంతకం

..మిగతా 2లో



19న బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం

కెసిఆర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు

ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించే అవకాశం

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (ప్రభాత ఉదయం): ఈ నెల 19న భారత రాష్ట్ర సమితి విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరుగనున్నది. తెలంగాణ భవన్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశాశం జరుగనుంది. త్వరలోనే పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుక జరుగనున్నది. ఈ క్రమంలో నే విస్తృత స్థాయి కార్యవర్గాన్ని సమావేశ పరచాలని కేసీఆర్ నిర్ణయించారు. ఈ మేరకు భేటీ నిర్వాహణకు సంబంధించి పార్టీ కార్యవర్గ నిర్వహణ అధ్యక్షుడు కేటీఆర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఈ భేటీలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, పార్టీ నిర్మాణం, నిర్మాణాత్మక అంశాలపై

..మిగతా 2లో

హైదరాబాద్‌లో గూగుల్ ఎఐ సెంటర్ ఏర్పాటు

సిఎం రేవంత్ సమక్షంలో కుదిరిన ఎంవోయూ

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (ప్రభాత ఉదయం): :హైదరాబాద్‌లో గూగుల్ ఎఐ సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. ఈ మేరకు సిఎం రేవంత్ సమక్షంలో ప్రభుత్వంతో గూగుల్ ప్రతినిధులు ఒప్పందం కుదుర్చుకుంది. టి హబ్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సిఎం రేవంత్, ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాఉబ, సెక్రటరీ జయేశ్ రంజన్, గూగుల్ ప్రతినిధులు పాల్గొన్నారు. కృత్రిమ మేధతో పాటు అంకుర పరిశ్రమలకు గూగుల్ తోడ్పాటును అందించనుంది. వ్యవసాయం, విద్య,రవాణారంగం, డిజిటల్ రంగంలో గూగుల్ సహకారం అందిస్తుందని ఆ సంస్థ ప్రతినధులు ప్రకటించారు.

పార్లమెంట్ ముందుకు కొత్త ఐటి చట్టం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 (ప్రభాత ఉదయం): ప్రస్తుతం అమలులో ఉన్న దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం స్థానంలో కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకురానుంది. దీనిలో భాగంగా ఆదాయపు పన్ను (ఐటీ) నూతన బిల్లు పార్లమెంటు ముందుకు వచ్చింది. విపక్షాల నిరసనల మధ్యే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో ప్రకటించిన మేరకు బిల్లును తీసుకుని వచ్చారు. అయితే విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. బిల్లుకు నిరసనగా వాకౌట్ చేయడం గమనార్హం. అనంతరం కాసేపటికే లోక్‌సభ మార్చి 10కి వాయిదా పడింది. 1961లో రూపొందించిన ఆదాయపు పన్ను చట్టానికి, ఎన్నో సవరణలు జరిగాయి. దీంతో సంక్లిష్టంగా తయారైంది. పన్ను చెల్లింపుదార్లకు వ్యయాలూ పెరిగాయి. దీంతో ఈ చట్టాన్ని సమీక్షించి, సరళతరం చేస్తామని 2024 జులై బడ్జెట్‌లో ప్రభుత్వం పేర్కొంది. ఆ మేరకు ఇప్పుడు బిల్లును రూపొందించారు. ఈ చట్టాన్ని సమీక్షించడానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి ఒక అంతర్గత కమిటీని ఏర్పాటు చేసింది. చట్ట సమీక్షకు 22 ప్రత్యేక సబ్ కమిటీలనూ ఏర్పాటు చేశారు. మొత్తం మీద కొత్త చట్టం సమీక్ష నిమిత్తం 6500 సలహాలను ఆదాయ పన్ను విభాగం అందుకుంది. వీటన్నిటినీ పరిగణనలోకి తీసుకుని, కొత్త బిల్లు తీసుకొచ్చారు. మొన్నటి బడ్జెట్‌లో కూడా ఆదాయపు పన్న విషయంలో సరళీకరణ చేపట్టామని అన్నారు. అందుకు అనుగుణంగా కొట్ట ఐటి చట్టానికి ఇటీవలే కేబినేట్ ఆమోదించింది. దానికి చట్టబద్ధత కల్పించేందుకు పార్లమెంటు ముందుకు తీసుకుని వచ్చారు.

పదో తరగతి పరీక్షల్లో కీలకమార్పు

మొదటి పేజీ తరువాయి...

కూడా చేయాలి. విద్యార్థికి సంబంధించిన ఇతర వివరాలు కూడా అందులో ముందుగానే ముద్రించి ఉంటాయి. వాటిని విద్యార్థులు సరిచూసుకోవాలి. వివరాల్లో తప్పులున్నా.. ఆ ఓఎంఆర్ తనది కాకపోయినా.. విద్యార్థులు వెంటనే ఇన్విజిలేటర్‌కు చెప్పాల్సి ఉంటుంది. అలాగే వారిచ్చే ఇతర నామినల్ రోల్ పత్రంలో సరైన వివరాలను రాయాల్సి ఉంటుంది. ఇక ఈ పరీక్షలు ముగిసిన తర్వాత మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల్లో ప్రతిరోజూ ఓఎంఆర్ పత్రాలను విద్యార్థులకు అందిస్తారు. నేరుగా పబ్లిక్ పరీక్షల్లో ఓఎంఆర్ పత్రాలను ఇవ్వడం వల్ల విద్యార్థులు అయోమయానికి గురయ్యే అవకాశం ఉంది. అందువల్ల కొందరు విద్యార్థులు తప్పులు చేసే అవకాశం ఉంది. మరికొందరికి సమయం వృథా అయ్యే ఛాన్స్ ఉంది. దీన్ని నివారించేందుకు ప్రీ ఫైనల్ పరీక్షల్లో నమూనా ఓఎంఆర్ పత్రాలను ఇవ్వాలని పాఠశాల విద్యాశాఖ భావిస్తోంది. దీనివల్ల విద్యార్థులకు కొంత సాధన అవుతుందని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు ఈవీ నరసింహారెడ్డి పేర్కొన్నారు. అలాగే గత ఏడాది వరకు 4 పేజీల మెయిన్ బుక్‌లెట్ తొలుత జారీ చేసి.. అది సరిపోకపోతే అదనపు షీట్లను ఇచ్చేవారు. దీంతో అదనపు షీట్ల సంఖ్యను కూడా ఓఎంఆర్ పత్రంపై రాసేవారు. అయితే ఈసారి మాత్రం ఇంటర్మీడియట్ తరహాలో 24 పేజీల బుక్‌లెట్‌ను పదో తరగతి విద్యార్థులకు కూడా ఇస్తున్నారు. దీనివల్ల బుక్‌లెట్‌పై అదనపు పత్రాల సంఖ్య రాయవల్సిన అవసరం ఉండదు. ఇలాంటి మార్పులన్నింటి దృష్ట్యా ప్రీ ఫైనల్ పరీక్షల్లో నమూనా ఓఎంఆర్ పత్రాలను అందించాలని విద్యాశాఖ భావిస్తుంది.

వక్ఫ్ బిల్లుకు రాజ్యసభ ఆమోదం

మొదటి పేజీ తరువాయి...

రాజ్యసభ ఆమోదం తెలిపింది. కాగా, జనవరి 29న ముసాయిదా నివేదికను జెపిసి ఆమోదించిన విషయం తెలిసిందే. బీజేపీ సభ్యులు సూచించిన 14 సవరణలను కమిటీ ఆమోదించింది. అయితే కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ, ఆప్, శివసేన(యూబీటీ), ఏఐఎంఐఎంతోసహా ప్రతిపక్ష సభ్యులు సూచించిన ప్రతి మార్పును కమిటీ తిరస్కరించింది. ఈ సవరణలతో వక్ఫ్‌బోర్డులలో ముస్లి మేతరులు కూడా సభ్యులుగా ఉంటారు. ఈ బిల్లుపై ముస్లింలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టి త్వరితగతిన ఆమోదింప జేసుకుంది.

అమెరికా చేరుకున్న ప్రధాని మోడీ

మొదటి పేజీ తరువాయి...

క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'డొనాల్డ్ ట్రంప్‌ను కలవడానికి, భారతదేశం–యుఎస్ఎ సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని నిర్మించడానికి ఎదురుచూస్తున్నాను. మన దేశాలు, మన ప్రజల ప్రయోజనం కోసం మెరుగైన భవిష్యత్తు కోసం కలిసి పనిచేస్తూనే ఉంటాయి' అని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం తెల్లవారు జామున అమెరికాకు చేరుకున్నారు. ఫ్రాన్స్‌లో తన రెండు రోజుల పర్యటనను ముగించిన తర్వాత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలవడానికి. వారు ప్రతినిధి స్థాయి ఫార్మాట్లలో ద్వైపాక్షిక సమావేశాలను నిర్వహిస్తారు. గురువారం వాషింగ్టన్‌లో అధ్యక్షుడు ట్రంప్‌తో జరిగే సమావేశానికి ముందు మోడీ అదనపు సుంకాల కోతలకు సిద్ధమవుతున్నారు. ఇది భారతదేశానికి అమెరికన్ ఎగుమతులను పెంచవచ్చు.అధ్యక్షుడు ట్రంప్, డోజ్ అధిపతి ఎలాన్ మస్క్‌తో భేటీ కానున్నారు. ఈ సందర్భంగా మోదీకి భారత సంతతి వారు ఘనంగా స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ప్రపంచంలోనే అత్యంత ప్రత్యేకమైన అతిథి గృహంలో బస చేస్తున్నారు. 1651 పెన్సిల్వేనియా అవెన్యూలోని బ్లెయిర్ హౌస్ ఆయనకు ఆతిథ్యం ఇస్తోంది. ఈ భవనం శ్వేత సౌధానికి ఎదురుగా ఉండటం దీని విశేషం. అమెరికాలో పర్యటించే అత్యంత ప్రత్యేకమైన అతిథులకు ఇక్కడ బస ఏర్పాటు చేస్తారు. గతంలో చాలా మంది దేశాధ్యక్షులు, రాజకుటుంబ సభ్యులకు దీనిని విడిదిగా వాడారు. దౌత్యపరంగా ప్రాధాన్యమున్న భవనంగా దీనిని భావిస్తారు. ఇది కేవలం విలాసవంతమైన గెస్ట్‌హౌస్ మాత్రమే కాదు. అమెరికా ఆతిథ్యానికి చిహ్నంగా నిలిచింది. దాదాపు 70 వేల చదరపుటడుగుల్లో నాలుగు భవనాలు

అనుసంధానమై ఉండటం దీని ప్రత్యేకత. ఇక్కడ మొత్తం 119 గదులు ఉన్నాయి. వీటిలో 14 బెడ్రూమ్‌లు, 35 బాత్ రూమ్‌లు, మూడు డైనింగ్ గదులున్నాయి. అత్యాధునిక బ్యూటీ సెలూన్ కూడా దీనిలో ఉంది. ఇక్కడి వచ్చిన అతిథులకు ఫైవ్‌స్టార్ ఆతిథ్యం ఇస్తారు. అమెరికా చరిత్రను తెలిపే పురాతన వస్తువులు, ఆర్ట్స్‌తో దీనిని అలంకరించారు. 1824లో ఈ భవనాలను నిర్మించారు. ప్రెస్టోన్ ఫ్రాన్సిస్ బ్లెయిర్ 1837లో కొనుగోలు చేశారు. ఆయన పేరును దీనికి పెట్టారు. రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత శ్వేతసౌధానికి అతిథుల తాకిడి గణనీయంగా పెరిగింది. చాలా దేశాధినేతలు, సైన్యాధినేతలు అక్కడే బస చేసేవారు. ఆ తర్వాత 1942లో అమెరికా ప్రభుత్వం ఈ హౌస్‌ను అద్దెకు తీసుకొంది. ఆ ఏడాది చివరి నాటికి 1.56లక్షల డాలర్లకు కొనుగోలు చేసింది. అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ఆ దేశ డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసీ గబ్బర్డ్‌తో భేటీ అయ్యారు. వీరిద్దరూ పలు అంశాలపై చర్చించారు. డీఎన్ఐగా ఆమె నేడు పదవీ బాధ్యతలు చేపట్టడం విశేషం.

మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ ఉత్తర్వులు జారీ

మొదటి పేజీ తరువాయి...

జరిగింది. అనుకున్నట్లుగానే కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 174(1) ప్రకారం రాష్ట్ర అసెంబ్లీలు చివరిసారిగా సమావేశమైన ఆరు నెలల్లోపు సమావేశమవ్వాలి. మణిపూర్‌లో చివరి అసెంబ్లీ సమావేశం ఆగస్టు 12, 2024న జరిగింది.. దీనితో బుధవారం తదుపరి సమావేశానికి గడువు విధించారు. అయితే, ఆదివారం ముఖ్యమంత్రి ఎన్ బిరెన్ సింగ్ రాజీనామా చేయడంతో, సోమవారం ప్రారంభం కావాల్సిన బడ్జెట్ సమావేశాన్ని గవర్నర్ అజయ్ భల్లా రద్దు చేశారు. సీఎం రాజీనామా తర్వాత.. రాష్ట్రంలో ఏ పార్టీ లేదా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకు రాలేదు..

ఫిబ్రవరి 10 నుండి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కావాల్సి ఉండగా..

మణిపూర్ అసెంబ్లీ సమావేశాలు ఫిబ్రవరి 10 నుండి ప్రారంభం కావాల్సి ఉంది. ఈ అసెంబ్లీ సమావేశంలో బిరేన్ సింగ్‌పై అవిశ్వాస తీర్మానం తీసుకురావడానికి కాంగ్రెస్ సిద్ధమవుతున్న సమయంలో.. బీరెన్‌సింగ్‌పై సొంత ఎమ్మెల్యేలే తిరుగుబాటు చేశారు. పరిస్థితి చేజారిపోవడంతో తన పదవికి రాజీనామా చేశారు బీరెన్‌సింగ్..

రాష్ట్రపతి పాలన విధించడం వల్ల కలిగే ప్రభావం..

ఏదైనా రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించినప్పుడు, ఆ రాష్ట్ర పాలనలో అనేక మార్పులు జరుగుతాయి. రాష్ట్ర పరిపాలన రాష్ట్రపతి నియంత్రణలోకి వస్తుంది. రాష్ట్రపతి తన ప్రతినిధిగా, పరిపాలనను నడిపించే బాధ్యతను గవర్నర్‌కు అప్పగిస్తారు..

రాష్ట్ర చట్టాలపై దాని ప్రభావం ఏమిటి?..

సాధారణంగా రాష్ట్ర అసెంబ్లీలు చట్టాలు చేస్తాయి. కానీ, రాష్ట్రపతి పాలన సమయంలో, పార్లమెంటు రాష్ట్ర చట్టాలను రూపొందిస్తుంది. సమావేశాలు జరగకపోతే రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీ చేయవచ్చు. రాష్ట్రపతి పాలన గరిష్టంగా 6 నెలల పాటు విధించబడుతుంది. కానీ, దీనిని 3 సంవత్సరాల వరకు కూడా పొడిగించవచ్చు. దీనికి పార్లమెంటు అనుమతి అవసరం.

ఏ పరిస్థితులలో రాష్ట్రపతి పాలన విధిస్తారు..

ఏ రాష్ట్రంలోనైనా రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ నిబంధనలను పాటించలేనప్పుడు రాష్ట్రపతి పాలన విధిస్తారు.. శాంతిభద్రతలు విఫలమైతే ఆ రాష్ట్రంలో కూడా రాష్ట్రపతి పాలన విధిస్తారు.. అంతేకాకుండా, ప్రభుత్వం మైనారిటీలోకి వచ్చి స్థిరమైన ప్రభుత్వం ఏర్పాటు చేయలేనప్పుడు రాష్ట్రపతి పాలన విధిస్తారు. ఇది కాకుండా, అవినీతి, తిరుగుబాటు, విపత్తు లేదా ఇతర కారణాల వల్ల ప్రభుత్వం విఫలమైతే రాష్ట్రపతి పాలన విధిస్తారు.

అయితే.. రాష్ట్రపతి పాలన విధించే అవకాశం ఉందని వస్తున్న వార్తల మధ్య, గవర్నర్ అజయ్ కుమార్ భల్లా గురువారం సీనియర్ భద్రతా అధికారులతో కీలకమైన సమావేశాన్ని ఏర్పాటు చేశారు.. రాష్ట్రపతి పాలన అనంతరం తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై చర్చలు జరిపారు.

బిసి జాబితాలో ముస్లింలను చేరిస్తే ఊరుకోం

మతపరమైన రిజర్వేషన్లకు బిజెపి వ్యతిరేకం

బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే

కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్

హైదరాబాద్, ఫిబ్రవరి 12 (ప్రభాత ఉదయం): మతపరమైన రిజర్వేషన్లకు బిజెపి వ్యతిరేకమని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. బిసి జాబితాలో ముస్లింలను చేరిస్తే ఆమోదించే ప్రసక్తే లేదని అన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. రిజర్వేషన్ల అంశాన్ని కేంద్రంపై నెట్టాలనుకోవడం మూర్ఖత్వమని విమర్శించారు. బిసి రిజర్వేషన్లు అమలు చేయాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ కు లేదనేది తేట తెల్లమైందన్నారు. బిసిల్లో ముస్లింలను చేర్చడం వల్ల బిసిలకు రిజర్వేషన్లు తగ్గుతాయని చెప్పారు. బిసిలకు కాంగ్రెస్ మరింత అన్యాయం చేస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే బిసి జాబితా నుంచి ముస్లింలను తొలగించాలని సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే ధైర్యం కాంగ్రెస్ కు లేదని దుయ్యబట్టారు. ఎన్నికలు నిర్వహించకపోతే ఆర్థిక సంఘం నిధులు రావని, నిధులు రావని తెలిసినా స్థానిక సంస్థల ఎన్నికలను ఎందుకు జాప్యం చేస్తున్నారని బండి సంజయ్ ప్రశ్నించారు. బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ? 'బీసీ జాబితాలో ముస్లింలను చేరిస్తే ఆమోదించే ప్రసక్తే లేదు. మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం. ఈ విషయం తెలిసి కూడా కేంద్రంపై నెట్టాలనుకోవడం మూర్ఖత్వం. బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు లేదని తేటతెల్లమైంది. బీసీల్లో ముస్లింలను చేర్చడంవల్ల బీసీలకు దక్కాల్సిన రిజర్వేషన్లు దక్కకుండా పోతాయి. కాంగ్రెస్ పార్టీ బీసీలకు మరింత అన్యాయం చేస్తోంది. ముస్లింలను బీసీల్లో కలిపితే హిందూ సమాజమంతా తిరగబడటం ఖాయం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పడం తథ్యం. కాంగ్రెస్‌కు

చిత్తశుద్ధి ఉంటే బీసీ జాబితాలో నుండి ముస్లింలను తొలగించాల్సిందే. ఎన్నికల హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాల్సిందే' అని అన్నారు. 'ఇచ్చిన మాట తప్పుతూ బీసీలను నిండా ముంచుతున్న పార్టీ కాంగ్రెస్. బీసీలంతా కాంగ్రెస్ మోసాలను గుర్తించాలని కోరుతున్నా. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే దమ్ము కాంగ్రెస్‌కు లేదు. మార్చి లోపు స్థానిక ఎన్నికలు నిర్వహించకపోతే తెలంగాణకు నష్టమని తెలీదా?. 15వ గ్రాంట్స్ కమిషన్ నిధులు ఆగిపోతాయని తెలిసి కూడా జాప్యం చేస్తారా?. ఇప్పటికే రెండు దఫాలుగా నిధులు రాలేదు. 73, 74వ రాజ్యాంగ సవరణలను ఉల్లంఘిస్తున్నారు. స్థానిక సంస్థలకు ఐదేళ్లకోసారి తప్పనిసరిగా ఎన్నికలు నిర్వహించాలని రాజ్యాంగం చెబుతోంది. మీరు ఆమోదించిన రాజ్యాంగాన్ని మీరే అవమానిస్తారా. రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకుని తిరగడం కాదు.. రాజ్యాంగాన్ని అమలయ్యేలా చూడాలి. సర్పంచ్ లేకుంటే గ్రామ సభలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు జరిగేదెలా?. గ్రామాల్లో పూర్తిగా అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడుతున్నా పట్టించుకోరా?. ఓడిపోతామనే భయానికి స్థానిక ఎన్నికలు నిర్వహించడం లేదని బండి సంజయ్ పేర్కొన్నారు.

19న బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం

మొదటి పేజీ తరువాయి...

చర్చించనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ వైఫల్యాలలపై చర్చించడంతో పాటు వాటిని ఎండగట్టేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించి.. ప్రజలను చైతన్యం చేసేందుకు అనుసరించాల్సిన విధానాలపై శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. కేసీఆర్ అధ్యక్షతన పార్టీ రాష్ట్ర కార్యవర్గం, జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ, ఎంపీలు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పోరేషన్ ఛైర్మన్లు, జిల్లా పరిషత్ ఛైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు.. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు హాజరవుతారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలమీద ప్రధానంగా చర్చ జరగనుంది. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు అనుగుణంగా పార్టీ శ్రేణులు చేపట్టవలసిన కార్యాచరణపై సమగ్ర చర్చ జరగనుంది. ప్రభుత్వం ఇచ్చిన హామీలను సాధించుకుంటూ, తమ హక్కులను తాము కాపాడుకునే దిశగా రాష్ట్ర ప్రజలను చైతన్యం చేసేందుకు పార్టీ నాయకత్వం అనుసరించాల్సిన వ్యూహాలు విధానాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. సమగ్ర చర్చ జరిపి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే కీలక సమావేశం కాబట్టి ఆహ్వానితులందరూ రావాలని కేటీఆర్ స్పష్టం చేశారు.

బిసి రిజర్వేషన్లపై చేతులు దులుపుకుంటే కుదరదు

మొదటి పేజీ తరువాయి...

ఇతరులు కోర్టుకు వెళ్లే అవకాశం ఇచ్చి చేతులు దులుపుకోవాలని ప్రభుత్వం చూస్తున్నట్లుగా నిర్దిష్టమైన సమాచారం ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన ఉద్యమాలకు దిగొచ్చిన ప్రభుత్వం బీసీ బిల్లు పెడుతామని ప్రకటించిందని.. ఇదే బీసీలందరి తొలి విజయమన్నారు. మళ్లీ కుల సర్వేకు అవకాశం ఇస్తామని ప్రభుత్వం చెప్పిందని.. 15 రోజుల కాకుండా నెల రోజుల పాటు సమయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో 60శాతం మంది తమ ఇళ్లకు సర్వే చేసే వారు రాలేదని అంటున్నారని.. రీ సర్వేపై ప్రభుత్వం విస్తృతంగా ప్రచారం చేయాలని ప్రభుత్వాని సూచించారు. టోల్ ఫ్రీ నంబర్లను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

కార్మికుల హక్కుల పరిరక్షణలో యూనియన్ నిరంతరం పోరాటం

ఇబ్రహీం భాగ్ లో యూనియన్ జెండా ఎగురవేస్తున్న ఉద్యోగ సంఘం నేత భాస్కర్ రెడ్డి

పుప్పాలగూడలో 1104 యూనియన్ ప్లాటినం జూబ్లీ ఉత్సవాలలో జెండా ఎగరవేస్తున్న యూనియన్ నాయకులు

చేవెళ్లలో 114 యూనియన్ ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు జరుపుకుంటున్న యూనియన్ నాయకులు

1104 కంపెనీ అడిషనల్ సెక్రటరీ సైబర్ సిటీ సర్కిల్ రీజినల్ సెక్రటరీ భాస్కర్ రెడ్డి, సైబర్ సిటీ సర్కిల్ ఘనంగా విద్యుత్ ఉద్యోగుల 1104 యూనియన్ ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు

గండిపేట/శంకర్పల్లి/మొయినాబాద్/చేవెళ్ల, ఫిబ్రవరి 13 (ప్రభాత ఉదయం) కార్మికుల హక్కుల పరిరక్షణలో,సమస్యలు సాధనలో 1104 యూనియన్ అలుపెరుగని పోరాటం చేస్తూ 75 వసంతాలు పూర్తి చేస్తుందని 1104 కంపెనీ అడిషనల్ సెక్రటరీ సైబర్ సిటీ సర్కిల్ రీజినల్ సెక్రటరీ భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం 114 యూనియన్ 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని 76వ వసంతంలో చేరిన సందర్భంగా ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు, పండగ వాతావరణంలో జరుపుకుంటూ, ఇబ్రాహీం బాగ్ డివిజన్ పరిధిలోని అన్ని సెక్షన్లో, నార్సింగి, ఇబ్రహీం బాగ్, ఉమ్మడి శంకర్పల్లి, చేవెళ్ళ, షాబాద్, ఉమ్మడి మోహినాబాద్లో ఘనంగా యూనియన్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో 1104 కంపెనీ అడిషనల్ సెక్రటరీ సైబర్ సిటీ సర్కిల్ రీజినల్ సెక్రటరీ భాస్కర్ రెడ్డి ,సైబర్ సిటీ సర్కిల్ రీజినల్ ప్రెసిడెంట్ రామ్ మోహన్, రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభాకర్, సైబర్ సిటీ సర్కిల్ ఆఫీసు సెక్రటరీ రాజేష్ , ఇబ్రహీం బాగ్ డివిజన్ ప్రెసిడెంట్ రత్నం, సెక్రటరీ పరబ్రహ్మమూర్తి, శంకర్ నాయక్, మధుసూదన్ రెడ్డి , సిహెచ్ రాజు , రాఘవేందర్ రెడ్డి , సంపత్ రెడ్డి, మురళీకృష్ణ, యాదగిరి , మాణిక్యం ,మధుసూదన్ రెడ్డి , చిన్న పుల్లయ్య నాయకులు, కార్మిక సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

శంకర్పల్లిలో ఉత్సవాలు జరుపుకుంటున్న విద్యుత్ 1104 యూనియన్ నాయకులు

మొయినాబాదులో కేక్ కట్ చేస్తున్న ఉద్యోగ సంఘం నేత భాస్కర్ రెడ్డి

పి చంద్ర దేవరాజ్

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జాతీయ వాలీబాల్ పోటీలకు ఎంపికైన అత్తాపూర్ నివాసి

బుద్వేల్, ఫిబ్రవరి 13 (ప్రభాత ఉదయం) : ఈ నెల 18 నుంచి చెన్నై లో జరుగనున్న ఆల్ ఇం డియా సివిల్ సర్వీసెస్ వాలీబాల్ జాతీయ క్రీడల పోటీలలో అత్తాపూర్ లక్ష్మీరామ్ హరన్ అ పార్ట్మెంటుకు చెందిన పుంజాల చంద్ర దేవరాజ్ ఎంపికైనారు. సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ కో ఆర్డినేషన్ కమిటీ, రీజినల్ స్పోర్ట్స్ బోర్డు ఆధ్వర్యంలో ఈ ఎంపిక జరిగింది. చంద్ర దేవరాజ్ ప్రస్తుతం ఆదాయ పన్ను శాఖలో టాక్స్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్నారు.

అత్తాపూర్ ఇన్స్పెక్టర్గా భాధ్యతలు స్వీకరిస్తున్న నాగేశ్వర్ రావు

రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలసిన నాగేశ్వర్ రావు

అత్తాపూర్ ఇన్స్పెక్టర్గా భాధ్యతలు స్వీకరించిన నాగేశ్వర్ రావు

బుద్వేల్, ఫిబ్రవరి13(ప్రభాత ఉదయం): అత్తాపూర్ ఇన్స్పెక్టర్ గా నాగేశ్వర్ రావు గురువారం భాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న టి.వెంకట్రామిరెడ్డి హెచ్ఎండీఏ ఇన్స్ పెక్టర్ గా బదిలీ కావడంతో ఆయన స్థానంలో శంషాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఏయిర్ ఫోర్ట్ పోలీస్ స్టేషన్ లో డీఐ గా పనిచేస్తున్న నాగేశ్వర్ రావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానన్నారు. అనంతరం ఆయన రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిసారు.

భగవతీగూడలో కార్పొరేటర్ పి. అర్చన జయప్రకాశ్ పర్యటన

బుద్వేల్ భగవతీ గూడ బస్తీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ పి అర్చన జయప్రకాష్

బుద్వేల్, ఫిబ్రవరి13 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ డివిజన్ లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కార్పొరేటర్ పి.అర్చన జయప్రకాశ్ తెలిపారు. బుద్వేల్ భగవతీగూడ లో గురువారం ఉదయం ఆమె పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు రాజ్ కుమార్ యాదవ్, రాందాస్, సూర్యప్రకాశ్ రెడ్డి, శ్రీనివాస్, మధు, డి.ప్రవీణ్, పి.బాల్ రెడ్డి, వెంకట్ తదితరులు తమ బస్తీలో విద్యుత్ స్థంబాలు చాలా వరకు రోడ్డు మధ్యలో ఉన్నాయని, కొన్ని ఒంగిపోయి ఉన్నాయని కార్పొరేటర్ పి.ఆర్చన జయప్రకాశ్ దృష్టికి తీసుకువచ్చారు. వాటిని బాగు చేయించి వీధి దీపాలు వెలిగేటట్లు చూడాలన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పి.అర్చన జయప్రకాశ్ మాట్లాడుతూ, భగవతీగూడ లో రూ.38లక్షలతో సీసీ రోడ్డు పనులు మంజూరు అయ్యాయని, వాటిని త్వరలో చేపట్టడం జరుగుతుందన్నారు. బుద్వేల్ శ్రీ క్రిష్ణకాలనీ సిరి అపార్ట్మెంట్ పక్క వీధిలో సీసీ రోడ్డు వేయడం జరిగిందన్నారు. రాజేంద్రనగర్ డివిజన్లో కోట్లాది రూపాయల పనులు జరుగుతున్నాయన్నారు. చాలా బస్తీలలో డ్రైనేజీ సమస్యలు పూర్తయ్యాయని గుర్తు చేశారు. నిత్యం ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తున్నామన్నారు.

ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సామ ఇంద్రపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామ ఇంద్రపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఉప్పర్పల్లి నాయకులు

సామ ఇంద్రపాల్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలుపుతున్న మైలార్ దేవుపల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్ ధనుంజయ

బుద్వేల్, ఫిబ్రవరి 13(ప్రభాత ఉదయం) : సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఉప్పర్ పల్లి వాస్తవ్యులు సామ ఇంద్ర పాల్ రెడ్డి జన్మదిన వేడుకలు గురు వారం ఉప్పర్ పల్లి లోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీల నాయకులు , కుల సంఘాల ప్రతినిధులు, స్థానికులు కుటుంబ సభ్యులు ఇంద్రపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేయించారు. ముందుగా ఇంట్లో సామ ఇంద్ర పాల్ రెడ్డి శ్రీ షిరిడీ సాయిబాబా కు పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు మాట్లాడుతూ, రాజకీయాలలో దమ్మున్న నాయకుడని గుర్తు చేశారు. ఇంద్ర పాల్ రెడ్డి భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు.

సమ్మక్క సారలమ్మకు పూజలు చేస్తున్న నీరుడు శ్రీరాములు ముదిరాజ్ కుటుంబ సభ్యులు

సమ్మక్క సారాలమ్మ దేవాలయంలో పూజా కార్యక్రమాలు

బుద్వేల్, ఫిబ్రవరి13(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ మానస హిల్స్ సమీపంలోని సమ్మక్క సారాలమ్మ దేవాలయం వద్ద గురువారం పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం మేడారం లో జాతర జరిగిన అనుతరం రాజేంద్రనగర్ మానస హిల్స్ సమీపంలో గల సమ్మక్క సారాలమ్మ దేవాలయాల వద్ద ఎదురుపున్నమి వేడుకల పేరుతో పూజలు నిర్వహిస్తారు. అమ్మవార్లను గద్దెలపై కూర్చోబెట్టి పూజలు, అన్నదాన కార్యక్రమాలు, కుంకుమ భరణీల సమర్పణ లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తారు. కిస్మత్పూర్ కు చెందిన నీరుడు శ్రీరాములు ముదిరాజ్ ఆద్వర్యంలో నీరుడు చంద్రకుమార్ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గురువారం నీరుడు శ్రీరాములు ముదిరాజ్ కుటుంబ సమేతంగా పూజలను నిర్వహించారు.

ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ను కలిసిన రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

రాజేంద్రనగర్ స్మశానవాటికలో బోరు వేయించండి ఎమ్మెల్యే గారు

బుద్వేల్, ఫిబ్రవరి13(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ స్మశానవాటికలో బోరు వేయించాలని కోరుతు గురువారం రాజేంద్రనగర్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ ను మైలార్ దేవుపల్లి లోని ఆయన నివాసంలో కలసి విజ్ఞప్తి చేశారు. రాజేంద్రనగర్ బస్తీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.శ్రీకాంత్ ఆద్వర్యంలో పార్టీ సీనియర్ నాయకులు వర్రి లలిత్, రాపోలు సత్తయ్య, పత్యార రాజు. ఎం.ఎ నయీమ్, పత్యార నర్సింహ్మ, పంబాల రాజు, సి రవి, రఫీక్, నిఖిల్, మనోహర్ తదితరులు ఎమ్మెల్యే టి.ప్రకాశౌగౌడ్ ను కలసిన వారిలో ఉన్నారు. స్మశానవాటిక లో బోరు లేకపోవడంతో రెండు సంవత్సరాలుగా ఎవరైన మరణించినప్పుడు నీటి ట్యాంకర్ పై ఆదారపడాల్సి వస్తుందన్నారు. బోరు వేయిస్తే అందరికీ ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రాజేంద్రనగర్ కల్లు కాంపౌండ్ సమీపంలోని బస్తీలో డ్రైనేజీ పైను లైన్ పనులు జరుగుతున్నాయని, అందుకు సహకరించిన ఎమ్మెల్కే టీ. ప్రకాశ్ గౌడ్ తో పాటు ప్రజా ప్రతినిధులందరికి దన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. రాజేంద్రనగర్ లో మిగిలిపోయిన పనులన్నింటిని దశల వారిగా పూర్తి చేయాలన్నారు. దానికి ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ పానుకూలంగా స్పందించారు. సాధ్యమైనంత త్వరగా రాజేంద్రనగర్ లో అభివృద్ధి పనులు చేయిస్తానన్నారు.

దుర్గా నగర్ చౌరస్తా లో పరిశీలన చేస్తున్న అదికారులు

డ్రైనేజీ పైపు లైన్ను రోడ్డు పక్కనుంచి వేయండి

బుద్వేల్, ఫిబ్రవరి13(ప్రభాత ఉదయం): మైలార్దేవుపల్లి డివిజన్ దుర్గానగర్ జంక్షన్ వద్ద రోడ్డు మధ్యలో నుంచి ఉన్న డ్రైనేజీ పైపు లైన్ ను పక్క నుంచి వేయాలని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ గౌడ్ జీహెచ్ఎంసీ అధికారులను కోరారు. ఆయన కోరిక మేరకు గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ ఈఈ నరేందర్ గౌడ్, ఏఈ నర్సింహ్మ మూర్తిలు దుర్గానగర్ చౌరస్తాకు చేరుకుని డ్రైనేజీ పైపు లైన్ గురించి పరిశీలన చేశారు. రోడ్డు మధ్యలో నుంచి కాకుండ పక్క నుంచి డ్రైనేజీ లైను వేయడానికి పరిశీలన చేస్తామన్నారు.

కులగణనలో ఆదర్శంగా నిలిచిన తెలంగాణ

సర్వేలో పాల్గొనని వారికోసం మరో ఛాన్స్
మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

కరీంనగర్, ఫిబ్రవరి13(ప్రభాత ఉదయం): తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే రాష్ట్రాలన్నింటికీ మార్గదర్శకంగా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కొంత మంది సర్వేలో పాల్గొనకుండా తమ సమాచారాన్ని ఇవ్వకపోవడంతో ఫిబ్రవరి 28 వరకు గడువు పొడిగించినట్లు చెప్పారు. భారాస నేతలు చెబుతున్నట్లు ఇది రీసర్వే కాదని పొన్నం స్పష్టం చేశారు. సర్వేలో పాల్గొనని భారాస నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యం మీద విశ్వాసం ఉంటే భారాస అగ్ర నేతలు సర్వేలో పాల్గొని తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. కరీంనగర్లో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. 'భాజపా వ్యాపారులస్తుల అనుకూల పార్టీ. కులగణన, బీసీ, ఎస్సీ వర్గీకరణ ఆ పార్టీకి ఇష్టం లేదు. ప్రజల అకాంక్షలకి అనుగుణంగా తెలంగాణలోనూ రిజర్వేషన్లు అమలు చేయాలి. సర్వే పూర్తయిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయి. సామాజిక మార్పు కలిగించే నిర్ణయం ఇది. రాజకీయ విమర్శల కొసమే భాజపా నేతలు బీసీలు, ముస్లింలపై విమర్శలు చేస్తున్నారు. ముస్లిం కమ్యూనిటీలోని పేద ముస్లింలు బీసీలోనే కొనసాగుతున్నారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంపై ప్రత్యేకంగా సమావేశం నిర్వహిస్తాం. బలహీన వర్గాలపై చిత్తశుద్ధి ఉంటే శాసనసభలో బిల్లును అడ్డుకొవద్దు' అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

సరోజిని నాయుడు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు

ఘనంగా సరోజిని నాయుడు జయంతి వేడుకలు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి13(ప్రభాత ఉదయం)మన సంస్కృతిలో తల్లికి ఉన్న ప్రాముఖ్యత.. ఎంతో మహోన్నతమైందని ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయురాలు రేవతి పేర్కొన్నారు. గురువారం ధరూర్ మండలంలోని జాంపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో.. సరోజినీ నాయుడు జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎం విద్యార్థులకు సరోజినీ నాయుడు జీవిత విశేషాలను గురించి వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు పలు పోటీలను నిర్వహించి.. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. తల్లి ప్రాముఖ్యతను గురించి వివరిస్తూ.. పాఠాలు, గేయాలను విద్యార్థులు ఆలపించారు.

కొత్తకోటలో శ్రీకృష్ణుని ఉత్సవ విగ్రహం, కళశాలకు పూజలు చేసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

కొత్తకోట, ఫిబ్రవరి 13(ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణంలో శ్రీకృష్ణ ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కాంగ్రెస్ నాయకులు ఊరేగింపులో పాల్గొన్నారు.శ్రీకృష్ణ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ దేవాలయము ఉత్సవ విగ్రహం , కలశాలలను కొత్తకోట పట్టణంలోని రాఘవేంద్ర స్వామి ఆలయం నుండి దేవాలయంకు ఊరేగింపుగా భారీ ఎత్తున ఊరేగింపు గా మేళ తాళాలతో, భజనలు, చిన్నారుల, మహిళల కోలాటాలతో, శ్రీకృష్ణ ఆలయానికి భక్తులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గొల్ల బాబు, వేముల శ్రీనివాస్ రెడ్డి, ఎం జె బోయోజ్, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, మేస్త్రి శ్రీనివాసులు, జెయం మి షేక్, పీ మోహన్ రెడ్డి,జెసిపి రాము, శివరామ్, కదిరే సాయిల్ యాదవ్, గుంత రమణ, సంజీవ్, భాస్కర్ యాదవ్,ఆలయ కమిటీ సభ్యులు, రాజకీయ ప్రముఖులు, ఊరి పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జిల్లా కలెక్టరేట్ ఏవో నరేందర్ కు ఫిర్యాదు చేస్తున్న పిడిఎస్ యు నాయకులు

అధిక వసూళ్లకు పాల్పడుతున్న మీ సేవా సెంటర్‌లపై చర్యలు తీసుకోవాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి13(ప్రభాత ఉదయం)జిల్లా వ్యాప్తంగా ఉన్న మీ సేవ సెంటర్ ల్లో అధిక వసూలకు పాల్పడుతు వినియోగదారులను దోపిడి గురి చేస్తున్న మీ సేవ ఆపరేటర్ల పై చర్యలు తీసుకోవాలని పీడిఎస్ యు జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా వ్యాప్తంగా మీసెంటర్ కేంద్రాలలో అదనపు చార్జీలు వసూలు చేస్తున్నారని జిల్లా కలెక్టరేట్ లోని ఏఓ నరేందర్ కు పీడిఎస్ యు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు నాయకులు మాట్లాడుతూ... జిల్లాలోని మీసేవ సెంటర్లో వినియోగదారుల నుంచి ప్రతి ట్రాంజాక్షన్ మీద రూ. 100 నుంచి రూ.200 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మీ సేవ సెంటర్లలో ధరల పట్టిక ఏర్పాటు చేయలేదన్నారు. కొత్త ధరల పట్టిక బోర్డును ఏర్పాటు చేసి అక్షరాలు పెద్దవిగా ఉండేటట్టు చూడాలని కోరారు. ఈడీఎం మీ సేవ సెంటర్ లలో నామమాత్రంగా తనిఖీలు చేసి చూసి చూడనట్టుగా మీ సేవా సెంటర్లను వదిలి వేస్తున్నారని విమర్శించారు. అలాగే మండల కేంద్రాలలో ధరణి రిజిస్ట్రేషన్లలో అధిక వసూళ్లకు పాల్పడుతున్న మీ సేవ నిర్వాహకులు ఒక గుంట పొలం నుంచి ఒక ఎకరా వరకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు కాకుండా అధిక ధరలు వసూలు చేస్తున్నారని వాటి పైన కూడా సమగ్రమైన దర్యాప్తు చేయాలని కోరారు. అధిక వసూళ్లు తీసుకుంటున్న మీ సేవ ఆపరేటర్లను ఐడి లను తొలగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు హాలింపాష సీపీఎం- న్యూ డెమోక్రసీ నాయకులు జమ్మిచేడు కార్తీక్ టిఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి సుభాన్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు బీరెల్లి దానయ్య, గంజిపేట కోళ్ల అంజి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఇసుక అవసరం ఉన్నవారికి ప్రభుత్వ ఇసుక వాహనం ద్వారానే సరఫరా చేస్తోంది

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

దళారులను ఆశ్రయించవద్దు... ఈ విషయంలో ప్రజలకు ఏమైనా సమస్యలు తలెత్తితే కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చు : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13(ప్రభాత ఉదయం)జిల్లా ప్రజల అవసరం మేరకు ప్రభుత్వ ఇసుక వాహనం ద్వారా ఇంటి వద్దకే ఇసుక సరఫరా చేయడం జరుగుతుందని, ఇసుకకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే ప్రజలు కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రజలకు సూచించారు. .వనపర్తి జిల్లాలో అక్రమ ఇసుక వ్యాపారం చేసేవారి పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.జిల్లాలో 12 ఇసుక రీచ్ లు ఉన్నాయని, గృహ నిర్మాణాలు చేపడుతున్న జిల్లా ప్రజలకు మన ఇసుక వాహనం ద్వారా తక్కువ ధరకే ఇసుక ఇంటి వద్దకు సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఇసుకకు సంబంధించి ఏమైనా సమస్యలు ఎదురైనట్లయితే ఐ డి ఓ సి లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 08545-233525 కు కాల్ చేసి తెలపవచ్చని చెప్పారు. నేరుగా వచ్చి సమస్య తెలియజేయాలనుకునేవారు ఐడిఓసి లోని రూమ్ నెంబర్ 115 కి వచ్చి తమ సమస్యలను తెలియజేసి సహాయం పొందవచ్చు అని చెప్పారు. ఉదయం ఆరు గంటల నుంచి, సాయంత్రం 6 గంటల వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.

శివ తత్వం మహా శక్తివంతమైన మోక్ష మార్గం: ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

శివమహా పడి పూజ మహోత్సవంలో పాల్గొన్న గద్వాల ఎమ్మెల్యే దంపతులు

శివ స్వాములు, శివ భక్తులతో మార్మోగిన ఓం నమః శివాయ నామస్మరణ

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి13(ప్రభాత ఉదయం)శివ తత్వం మహా శక్తివంతమైన మోక్ష మార్గం అని, ప్రతినిత్యం సాధన చేస్తేనే సత్ఫలితాలు లభిస్తాయని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. గురువారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన శివ స్వాముల మహా పడిపూజ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు, శివస్వాముల ఆధ్వర్యంలో గద్వాల ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి కృష్ణ మోహన్ రెడ్డి, కుమారుడు సాయి సాకేత్ రెడ్డిలు రుద్రహోమం, రుద్రాభిషేకం, మండపం పూజ, మహా పడి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా శివ స్వాములను, భక్తులను ఉద్దేశించి ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. శివ పంచాక్షరీ మంత్రము లో ఆ పరమేశ్వరుడు దాగి ఉన్నాడని, సాధన ద్వారా దర్శన భాగ్యం కలుగుతుందని అన్నారు. పురాతన కాలంలో యోగులు, ఋషులూ తదేక నిష్టతో తపమాచరించి శివానుగ్రహం పొందేవారని తెలిపారు. శివ మహా పడి పూజ మహోత్సవం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. శివనామస్మరణతో ఆ మహా మహా దేవుడిని కొలవడం పూర్వ జన్మసుకృతంగా భావిస్తున్నానని తెలిపారు. గద్వాల నియోజకవర్గం సుభిక్షంగా ఉండి, అన్ని విధాలుగా అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. అనంతరం గద్వాల ఎమ్మెల్యే ఆధ్వర్యంలో శివ స్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయనే స్వయంగా అందరికీ భోజనం వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రంలో శివ స్వాములు, శివ భక్తులు, గద్వాల నియోజకవర్గ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

భారీ సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించిన శివ స్వాములు, శివ భక్తులు

విద్యార్థులకు ఉత్తమ విద్యతో పాటు నాణ్యమైన పోషకాహారాన్ని అందించాలి

హాస్టల్లో రికార్డులను పరిశీలిస్తున్న అదన కలెక్టర్ నర్సింగ్ రావు

వంటశాలను తనిఖీ చేస్తున్న అదన కలెక్టర్

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి13(ప్రభాత ఉదయం) విద్యార్థులకు ఉత్తమ విద్య అందించడంతో పాటు, నాణ్యమైన పోషకాహారాన్ని అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అధికారులకు ఆదేశించారు. గురువారం గద్వాల మండలం లోని పుటాన్ పల్లి గ్రామంలో తెలంగాణ ట్రైబల్ వెల్‌ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల(బాలికల)ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో పరిస్థితులను సమీక్షించి, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజన తయారీ విధానాన్ని నిశితంగా పరిశీలించి, విద్యార్థులకు పోషకాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. విద్యార్థుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి, విద్యార్థుల హాజరు శాతం మెరుగుపరచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించిన అదనపు కలెక్టర్, పరిశుభ్రత విషయంలో ఎప్పుడూ శ్రద్ధ వహించాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించి, వారు ఏ విధంగా చదువుతున్నారు, ఏయే సబ్జెక్టులపై ఆసక్తి చూపుతున్నారు అనే విషయాలను తెలుసుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరిచే విధంగా వారికి ఉత్తమ విద్య అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పేర్కొంటూ, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేలా చదువు, విలువలు, క్రమశిక్షణ కలిగి ఉండేలా మార్గనిర్దేశం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మంత్రి కొండా సురేఖ పిఎస్ సోమరాజుకి ఫిర్యాదు చేస్తున్న జిల్లా ఎన్ఎస్ యు ఆర్ అధ్యక్షులు వెంకటేష్

జోగులాంబ ఆలయ ఈఓ అధికారిని తక్షణమే సస్పెండ్ చేయ్యాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి13(ప్రభాత ఉదయం)ప్రముఖ పుణ్యక్షేత్రాలైన శ్రీజోగుళాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయ కార్యనిర్వాహక అధికారి అక్రమాలు, అవినీతికి పాల్పడుతున్నారని, విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ డిమాండ్ చేశారు. గురువారం హైద్రాబాద్ లోని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య కార్యదర్శి ఎమ్ఎస్ఎస్. సోమరాజు కు శ్రీజోగుళాంబ ఆలయం ఈఓపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత కొన్ని సంవత్సరాలనుండి అలంపూర్ లోని శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయం గద్వాలలోని శ్రీ జమ్ములమ్మ ఆలయం, వెంకటపురంలోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయాలకు ఈఓగా వ్యవహరిస్తున్న పురేందర్, అవినీతికి పాల్పడుతూ కోట్ల రూపాయల ఆస్తులు కూడ పెట్టుకొని, అధికార దుర్వినియోగం చేస్తున్నాడని ఆరోపించారు. ప్రముఖ ఆలయాలలో అడిట్ నిర్వహించడం లేదని, భక్తులు ఆలయాలకు ఇచ్చే కానుకలకు, చెక్కులకు లెక్క పత్రం లేకుండా కాజేస్తున్నారన్నారు. బ్యాంకు అధికారులు కూడా ఆలయ ఈఓ కు సహకరిస్తున్నారని ఆరోపించారు. కార్యదర్శి సోమ రాజు వెంటనే స్పందించి దేవాదాయ కమిషనర్ కు పోన్ లో మాట్లాడి విచారణ జరపాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ఫీడర్లను ప్రారంభిస్తున్న ఎస్ ఈ శ్రీరామ్మోహన్

నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం: ఎస్ ఇ శ్రీ రామ్మోహన్

శంషాబాద్, ఫిబ్రవరి 13(ప్రభాత ఉదయం) విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించటానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని టీజీఎస్పీడీసీఎల్ రాజేంద్రనగర్ సర్కిల్ ఎస్ఇ శ్రీరామ్మోహన్ అన్నారు. గురువారం శంషాబాద్ లో గల ఆదర్శనగర్, ఆర్బీనగర్లలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ పీడర్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ ఈ శ్రీరామ్మోహన్ మాట్లాడుతూ... ప్రభుత్వం నాణ్యమైన, నిరంతర విద్యుత్ అందించాలని కృతనిక్షేయంతో ప్రత్యేక చొరవ తీసుకుంటుందన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా పనిచేసే ప్రజలకు అవసరమయ్యే విద్యుత్తు పరికరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ రమేష్, శంషాబాద్ అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ భాష, షాపూర్ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పదోన్నతి ఉత్సాహంతో పాటు విధులలో మరింత బాధ్యతను పెంచుతుంది

గద్వాల జిల్లా ప్రతినిధి,, ఫిబ్రవరి13(ప్రభాత ఉదయం)పోలీస్ సిబ్బందికి పదోన్నతి ఉత్సాహం తో పాటు విధులలో మరింత బాధ్యత పెంచుతుందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు అన్నారు. జోగుళాంబ గద్వాల్ జిల్లా 1999 బ్యాచ్ కు చెందిన ముగ్గురు కానిస్టేబుల్స్ అధికారులు ఏ .రేఖ రెడ్డి, మస్తాన్ , యాకూబ్ హుస్సేన్ లు హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పొందిన సంధర్భంగా వారు గురువారం జిల్లా ఎస్పీ ఛాంబర్ లో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ వారికి శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతూ... పోలీస్ శాఖలో పదోన్నతి ఉత్సాహంతో పాటు వారి విధులలో మరింత బాధ్యతను పెంచుతుందని అన్నారు. విధి నిర్వహణలో తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి, బాధ్యత తో పని చేసి ప్రజల మన్ననలు పొందితే పోలీస్ శాఖలో ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని ఎస్పీ అన్నారు.

రేషన్ గోధుమలతో ఉన్న టాటా ఏస్ వాహనం

20 క్వింటాళ్ల రేషన్ గోదుమలు సీజ్

బుద్వేల్, ఫిబ్రవరి 13(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ చింతల్మెట్ లో 20 క్వింటాళ్ల రేషన్ గోదుమల లోడ్ తో వెళుతున్న టాటా ఏస్ వాహనం (టీఎస్ 13యుసీ 7966) ను రాజేం ద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు గురువారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. వాహనాల తనిఖీ చేస్తున్న రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులకు గోదుమల లోడ్ తో వెళ్తున్న వాహనం కనిపించగా డ్రైవర్ సయ్యద్ రషీద్ (46) ను ఆపి ప్రశ్నించారు. రేషన్ దుకాణాలలో ప్రజలు తీసుకున్న గోదుమలను ఎక్కువ దరకు వారి నుంచి కొనుగోలు చేసి బహిరంగ మార్కెట్లో మరింత ఎక్కువ ధరకు అమ్మడానికి తీసుకువెళుతున్నట్లు తెలిపాడు. గోదుమల లోడ్ ఆటోను సీజ్ చేసి అత్తాపూర్ పోలీసులకు అప్పగించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608